# ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో మంత్రి తుమ్మల తనిఖీలు

**టి మీడియా,నవంబర్ 1,హైదరాబాద్:** తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆఫీసులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆఫీసు టైం అయినా సమయపాలన పాటించని సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కరికీ కూడా సమయపాలన లేదని మంత్రి ఫైర్ అయ్యారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరిన ఎంఐటీ భవనాలను, సరిగా లేని మెయింటెనెన్స్‌ను చూసి మంత్రి తుమ్మల అసహనం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలు ఆయన వెంట పలువురు అధికారులున్నారు.



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 12
సంచిక : 76
పేజీలు : 3

ఆదివారం, నవంబర్ 02, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# మెడికల్ షాపుల మాయాజాలం



కోడ్ డ్రెస్ కూడలేని నిర్వహకురాలు

**-లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది**

**-నామమాత్రంగా తనిఖీలు**

**టి మీడియా,నవంబర్ 1, ఖమ్మం బ్యూరో:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్‌ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారులి . మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతోలి లిచెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు.

**మామూళ్ల మత్తులో... కొందరు అధికారులు**

డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి -ఫార్మసీ, ఎం ఫార్మసీఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి.. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా అదికారు లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**పర్సంటేజీలు మాట్లాడుకొని..**

జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయి.

**నాయకులు కనుసన్నల్లో**

నెలవారీ వసూళ్లు మెడికల్ కేమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోషియేషన్ నేతలుగ చాలామణి అవుతున్న కొంతమంది కనుసన్న ల్లో జరుగుతున్న ట్లు ఆ ం ో ఎ ్ ణ ల ు ఉన్నాయి.నాయకులు గ చలా మణి అవుతున్న వారి లో ఎక్కువ మంది అసలు ఫార్మసిస్టు లు కారు.వీరి లో అత్యధికులు వేరే వారి పేరుతో లైసెన్స్ పొంది, అర్హత లేని వారితో షాప్ నిర్వహిస్తున్న వారు ఉన్నారు.మధిర లో ని ఒక కాప్లెకక్స్ వద్ద షాప్ నివాహకుడు నాయకుడు గ చలా మణి అవుతున్నాడు. ఇతను మందులు షాప్ తో పాటు,అదే షాప్ కేంద్రంగా మని ట్రాన్ఫర్ లాంటి ఇతర అనుమతి లేని వ్యాపా రాలు చేస్తున్నాడు.

**కారులో వెళ్లి కలెక్షన్స్**



ప్రతీ నెల 5 నుండి 10 వరకు కారులో ఒక వ్యక్తి కారులో జిల్లా లో షాప్ ల యూనియన్ నాయకులు గ చాలామణి అయ్యే వారి వద్ద నుండి తమ కోసం వసూళ్ల మొత్తం ను కలెక్ట్ చేసుకు పోతాడు అని పేరుంది. ఈ యన అధికారిన అనది కారీనా ఆన్నది తెలియాలి.అయా ప్రాంతాల్లో సీసి కెమెరాలు పరిశీలిస్తే అసలు బాగోతం బైటకు వస్తుంది.(మరికొన్ని వివరాలు మరో కదనం లో )

# ఫోరెన్సిక్ సైన్స్‌పై న్యాయవాదులకు అవగాహన

**-జిల్లా న్యాయమూర్తి పి.వసంత్**

**టీ మీడియా ,నవంబర్ 1 , కొత్తగూడెం**





న్యాయవిభాగం: కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం అనేది కీలకపాత్ర పోషిస్తుందని,న్యాయవాదులు దానిపై పక్కా అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి శ్రీ పి. వసంత్ తెలిపారు.శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) ఆధ్వర్యంలో "కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రో-బ్లాక్ డైరెక్టర్ శ్రీ మోహన్ ఎర్రగొల్ల మాట్లాడుతూ,భారత సాక్ష్య చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ,నేటి రోజుల్లో ఫోరెన్సిక్ పరిశోధనల అవసరం మరింత పెరిగిందని తెలిపారు.న్యాయవాదులు ఈరంగంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ పాలిగ్రఫీ టెస్ట్,ఫింగర్ ప్రింట్ అనాలసిస్,నార్కో అనాలిసిస్,హ్యాండ్ రైటింగ్ అనాలసిస్,సంతకం ధృవీకరణ వంటి అంశాల్లో పూర్తి సవివరమైన అవగాహన కల్పించారు.ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా అదనపు జిల్లా జడ్జి శ్రీమతి ఎస్.సరిత,న్యాయమూర్తులు శ్రీ ఎం. రాజేందర్, కె. కిరణ్ కుమార్, శ్రీమతి కె.కవిత,శ్రీమతి కె.సాయిశ్రీ, స్పెషల్ జుడిషియల్ సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లులి తదితరులు హాజరయ్యారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్లు జే.గోపికృష్ణ,సుంకర భానుప్రియ,సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి,జే.శివరామ్ ప్రసాద్,విజయ్ భాస్కర్ రెడ్డి,పి.నాగేశ్వరరావు,గంట వీరభద్రం,కిలారు పురుషోత్తం,గాజుల రామమూర్తి,బి.చిరంజీవి,నల్లమల ప్రతిభ,లక్ష్మీ సరిత,కాసాని రమేశ్,సహానజు పర్వీన్‌లి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా అడపాల మహాలక్ష్మి,యెర్రా కామేష్,సాధిక్ పాషా,ఎర్రపాటి కృష్ణ,మారపాక రమేష్,అంబటి రమేష్,దొడ్డా సామంత్,మేకల దేవేందర్,పాల రాజశేఖర్,పగిడిపల్లి శ్రీకాంత్,వడ్లకొండ హరిప్రసాద్,ఇందిరా ప్రియదర్శిని,బేబీ షామిలి,దారావత్ రాధాకృష్ణ,యాస యుగేందర్‌లి తదితర న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# అబార్షన్ కోసం ఐదు లక్షల ఎర..?

**- ప్రియుడి ఇంటి ముందు చంటి ధర్నా**

**టి మీడియా,నవంబర్ 1, నకిరేకల్:** వివాహేతర సంబంధం ఓ బిడ్డకు ప్రాణం పోసింది. ప్రెగ్నెన్సీ తొలగించుకోమంటే తొలగించుకోవా... ఐదు లక్షలు ఇస్తా అన్నగా.. అయినా పట్టించుకోవా... నేను చెప్పింది వినట్లేదుగా నీ దారి నీదే.. నా దారి నాదే.. అంటూ గత కొంతకాలంగా ప్రియుడు ప్రియురాలు మధ్య సంభాషణలు, చూపులు, పలకరింపులు కరువయ్యాయి. దీంతో ఆగ్రహించిన ప్రియురాలు నా బిడ్డకు తండ్రి అంటే ఎవరనీ చెప్పాలి. నమ్మించి మోసం చేస్తావా అంటూ నా బిడ్డకు న్యాయం చేయాలి తండ్రిగా కొనసాగాలి అంటూ ప్రియుడు ఇంటి ముందు చంటి బిడ్డతో ధర్నా చేసిన సంఘటన నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందిగ్రామస్తులు, బాధితురాలు రేణుక తెలిపిన వివరాల ప్రకారం... శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన రేణుక, నకిరేకల్ మండలం నెలిబండ గ్రామానికి చెందిన బోగిళ్ళ అశోక్ తో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొన్నేళ్ళకు అశోక్ అనారోగ్యంతో మృతి చెందాడు. అశోక్ ఉన్నప్పటి నుండే అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ఓరుగంటి విష్ణుతో తనకు వివాహేతర సంబంధం ఉందని తెలిపింది. అశోక్ మృతి చెందిన తర్వాత నీకు అండగా నేనుంటానని ఆయన నమ్మబలికి బాధితురాలితో పలుమార్లు శరీరకంగా కలిసి రెండు, మూడు సార్లు అబార్షన్లు సైతం చేయించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అబార్షన్లు చేయించడం ఏంటి అని గట్టిగా నిలదీయడంతో నాకు వివాహం

మిగతా 3లో



# స్మార్ట్ కిడ్జ్ వన సమారాధన



-చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వన ప్రాంగణం

-ఆకట్టుకున్న మ్యాజిక్ షో

**టీ మీడియా, నవంబర్, 1 ,ఖమ్మం** : ఉరకలేసే ఉత్సాహంతో స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు స్థానిక చెరుకూరి మామిడి తోటలో శనివారం నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన అందరిలో ఉల్లాసాన్ని నింపింది. నృత్యాలతో వన ప్రాంగణం హోరెత్తింది. సంతోషంగా చిన్నారులు నిర్వహించిన పలు రకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రోజంతా పాఠశాల చిన్నారులు వనంలో గడిపి స్నేహ బంధాన్ని చాటారు. పుస్తకాలతో బిజీబిజీగా రోజుల తరబడి కాలం గడుపుతున్న పాఠశాల చిన్నారులకు ఆటవిడుపుగా నిర్వహించిన వన సమారాధన విద్యార్థులలో మరింత హుషారుని నింపింది. అల్లరి చేస్తూ, కేకలేస్తూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరిస్తూ చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. జానపద, సాంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో వన ప్రాంగణ వేదికపై తోటి మిత్రులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మ్యాజిక్ కళాకారులు నిర్వహించిన మ్యాజిక్ ప్రదర్శన అందరిలో సంభ్రమాశ్చర్యాలను నింపింది. తమ కళ్ళముందే పలు రకాల వస్తువులు మాయమై కొత్త వస్తువులు దర్శనం ఇవ్వడం విద్యార్థులను మరింతగా అబ్బురపరిచింది. ఈ సందర్భంగా వన ప్రాంగణ వేదికపై పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వనాలు మనం జీవించడానికి ప్రాణవాయువును అందిస్తున్నాయని అందుకే చెట్లను దేవతలుగా భావించి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వన సమారాధనతో విద్యార్థులలో స్నేహబంధం, సహకారం, ఇతరుల పట్ల సంఘీభావం, ఆటపాటల విన్యాసాలు ప్రతి ఒక్కరికి పొంగే ఉత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు. రోజుల తరబడి పాఠశాలలో పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఆటవిడుపుగా కార్తీక వన సమారాధన నిర్వహించడం ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో సాంప్రదాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బిర్సా ముండా జయంతి

**టీ.మీడియా,నవంబర్1,చింతూరు:**బిర్స ముండా 150 జయంతి ఉత్సవాలు చింతూరు ఐ టీ డి ఎ పి ఓ శుభమ్ నొక్వాల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, బిర్సా ముండా జయంతి (జన జాతీయ గౌరవ దివస్) కార్యక్రమాలను నవంబర్ 1వతేదీనుండినవంబం 15వతేదీ2025వరకు విస్తృతంగానిర్వహించాలనినిర్ణయించారు.కార్యాలయానికి విచ్చేసిన ప్రాజెక్టు అధికారి ని కొమ్ము కోయ రేలా సాంప్రదాయ నృత్య బృందం స్వాగతించింది. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో, బిర్సా ముండా చిత్రపటానికి ఇతర స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి దీపప్రజ్వలనతో వందేమాతరం కేజీబీవీ స్కూల్ విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే రోజు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాల అలంకరణ చేశారు.ఈ సందర్భంగా వి.ఆర్. పురం మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు శ్యామల వెంకటరామయ్య పాల్గొని, తాము అల్లూరి సీతారామరాజుతో కలిసి పనిచేసిన అనుభవాలను వివరించారు. అనంతరం ఆయనకు సన్మాన చేశారు. తరువాత ఐ టీ డి ఎ నుండి ఎ పి ఆర్ పాఠశాల వరకు ఊరేగింపు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పి ఓ మొక్కలను నాటారు. మొక్కల వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్లను పాఠశాల విద్యార్థులు స్కాన్ చేసి బిర్సా ముండా జీవిత చరిత్రను (వికీపీడియా ద్వారా) చదివారు. కార్యక్రమంలో యన్ జి ఓ నాయకులు గాంధీ బాబు , ఎ పి ఓ, శ్యామల వెంకటరామయ్య స్వాతంత్ర్య సమరయోధుడు మొక్కలు నాటడంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మార్చ్ పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జాతీయ గీతం అనంతరం కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఐ టీ డి ఎ సిబ్బంది, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.



## పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమే

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**టీ మీడియా, నవంబర్1, ఖమ్మం** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు.ఖమ్మం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తూ, అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశద్రోహ వ్యాఖ్యలను ఖండించాలని, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు నినదించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ డా.. నెల్లూరి బెనర్జీ ఉపాధ్యక్షులు వీరెల్లి రాజేషు, నగరికంటి వీరభద్రం, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు, మంద సరస్వతి, రజిని రెడ్డి, పమ్మి అనిత, కొణతం లక్ష్మీనారాయణ, రవి గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, పీవీ చంద్రశేఖర్, మాధవ్, వీరభద్ర ప్రసాద్, ఐటీ సెల్ కందుల శ్రీకృష్ణ, ఆఫీస్ సెక్రెటరీ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అత్తింటి వేధింపులు.. న్యాయం చేయాలని మహిళ వేడుకోలు

**టి మీడియా,నవంబర్ 1,ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం రమన్నపాలెం గ్రామానికి చెందిన తాళ్లూరి రాజారావు భార్య సువర్తమ్మను తన భర్త రాజారావు, ఆడబిడ్డలు, అల్లుళ్లు, బంధువులు వేధింపులతో రోడ్డు మీదకు తోసేస్తే ఇంటి ముందు నాకు న్యాయం చేయాలంటూ భార్య నిరసన వ్యక్తం చేసింది. వివరాలకు వెళ్ళితే ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామానికీ చెందిన తాళ్లూరి రాజారావు(55) మధిర మండలం తోర్లపాడు గ్రామానికి చెందిన సువార్తను(36) 25 సంవత్సరాల క్రితం మూడో సంబంధంగా ఇరు కుటుంబాల పెద్దమనుషుల సమక్షంలో వివాహం చేసుకొని తీరా ఇప్పుడు నా మొదటి సంబంధం పిల్లల చదువులు పెళ్లిళ్లు, కాన్పులు పూర్తయింది.ఇప్పుడు భర్త రాజారావు నాకు వయసు అయిపోయింది నా శరీరం సహకరించట్లేదు నీతో నాకు శరీరకంగా అవసరం లేదు, నీ అవసరం నా నా పిల్లలకు,కుటుంబానికి, అవసరం లేదు నీ దారి నువ్వు చూసుకోవాలి అంటూ నా భర్త ఆడపడుచులు బంధువులు అవమానపరిచి రోడ్డు మీదకి నెట్టివేశారు నాకు న్యాయం చేయాలని దీనంగా బతిమిలాడుకున్న వినకుండా ఇంటి నుండి గెంటేశారు. తనకు న్యాయం చేసి సమాజంలో నన్ను గౌరవంగా చూసే విధంగా నన్ను అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని వేడుకుంది.నా బిడ్డకు న్యాయం చేయండి.



## డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం..

**,నవంబర్1,చింతూరు:**

**టి మీడియా ,చింతూరు** ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయసేవా విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత కళాశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణా కొత్త రాష్ట్రంగా ఏర్పడినప్పటికీనవంబర్1 వతేదీనేఆంధ్రప్రదేశ అవతరణదినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డాక్టర్.వై.పద్మ, డా.కె.శకుంతల, బి శ్రీనివాసరావు, యన్. అనంద్, జి.సాయి కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 30 లక్షల గంజాయి ఆయిల్ , వాహనాన్ని సీజ్

**టి మీడియా,నవంబర్ 1, ఖమ్మం:** జిల్లా రఘునాథ పాలెం లోని ఆపిల్ సెంటర్ లో ఈ రోజున ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం టౌన్ ఏసీపీ పర్యవేక్షణలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక అనుమానస్పద వాహనంలోని ఇద్దరు వ్యక్తుల నుండి 30 లక్షల విలువ గల హషీష్ ఆయిల్ (గంజాయి ఆయిల్) ,వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ తనిఖీలో రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ గజ్జెల నరేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## విలేఖరి ముసుగులో దందాలకు

### పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### -కాంగ్రెస్ అధ్యక్షుడు పాయం రామనర్సయ్య



**టి మీడియా,నవంబర్ 1,ఆళ్ళపల్లి:** మండలంలో ఓ దినపత్రిక విలేఖరి ముసుగులో అక్రమ దందాలు, అవినీతికి పాల్పడుతున్నాడని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడుతూ.. మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన ఓ దినపత్రిక విలేఖరి "నేను విలేఖరి"ని అంటూ.. తన పత్రికను అడ్డుపెట్టుకొని మండల వ్యాప్తంగా అక్రమ దందాలకు పాల్పడుతున్నాడని, మండలంలోని అమాయక ప్రజలు, ఉద్యోగులు, అధికారులను బెదిరింపులు, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఆయా గ్రామాల్లో అవినీతికి పాల్పడి పంచాయితీలు నిర్వహిస్తున్నాడని, ఇటీవల కాలంలో మండలంలో అభివృద్ధి పనులు చేయడానికి వచ్చిన కాంట్రాక్టర్లను బెదిరించి సిమెంట్, కంకర, రాడ్లతో సొంత ఇంటి నిర్మాణం చేపట్టాడని ఆరోపించారు. అదేవిధంగా ఆ విలేఖరి కరెంటును అనధికారంగా వాడుకుంటూ.. కరెంటు స్తభాలను విరగొట్టి తన పొలం చుట్టూ ఫెన్సింగ్ నిర్మించుకున్నాడని విమర్శించారు. పంచాయతీ కార్యాలయంలోని వీధిలైట్లను సైతం తన సొంత ఇంట్లో అమర్చుకున్నారు. మర్కోడు గ్రామంలోని ప్రభుత్వ గిడ్డంగి (నిల్వ శాల ) స్థలం, రేగడి చెరువు శిఖం భూమితో పాటు ఫారెస్ట్ భూములను కబ్జాకు పాల్పడ్డారని ఆరోపించారు.

ఆళ్ళపల్లి మండల కేంద్రంలో ఓ రైతు భూమిపై సైతం ఆ విలేఖరి కన్ను పడిందని, ఆ రైతు తన భూమిలో ఇంటి నిర్మాణం చేస్తుండగా "నాకు భూమి ఇస్తావా, లేక డబ్బులు ఇస్తావా" అంటూ ఆ విలేఖరి బెదిరింపులకు పాల్పడ్డాడని స్పష్టం చేశారు. దీనిపై అడ్డుగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీకి సంబంధం లేని అధికారులపై సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ, భూమి గల రైతు వద్ద అధికారులు, కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకున్నారని ఆరోపిస్తూ తప్పుడు కథనం రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వార్తా కథనంలోని ఆరోపణలు నిరూపించకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ముగ్గురు యువకులు పై పోక్సో ఫోకస్ కేసు నమోదు

**టీ మీడియా ,నవంబర్ 1 ,కొణిజర్ల:** మైనర్ పై అత్యాచారం సంఘటన శుక్రవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది.ఈ ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటనకు సంబంధించిన వివరాలు లోకి వెళ్తే. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలిక ఓ ప్రైవేట్ పాఠశాలలు 8వ తరగతి చదువుతుంది.సోమవారం రాత్రి 8:30 గంటల సమయంలో బాలిక చర్చి నుంచి ఇంటికి వెళుతుండగా కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు బాలికకు మీ తమ్ముడు కళ్ళు తిరిగి కింద పడ్డాడని మాయమాటలు చెప్పి ఓ ఇంటిలోకి తీసుకువెళ్లి బలత్కరించారు. మళ్లీ రాత్రి 11 గంటల సమయంలో రహస్యంగా బాలిక ఇంటి వద్దకు వెళ్లి గేటు తీసి ఇంటిలోకి ప్రవేశించి బాలికను పక్కనే ఉన్న పొదల్లోకి లాక్ వెళ్లి బలత్కరించేందుకు ప్రయత్నించడంతో బాలిక ఒక్కసారే కేకలు వేయడంతో సదరు వ్యక్తులు పారిపోయారు. విషయం అంతా కుటుంబ సభ్యులకు చెప్పడంతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాలిక తల్లి సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు ఎస్ఐ సూరజ్ తెలిపారు.

## యస్.బి.ఐ.టి. సహాయ

## ఆచార్యుడు జి. ప్రభాకర్ కు డాక్టరేట్



**టీ మీడియా, నవంబర్, 1 ఖమ్మం బ్యూరో :**స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల సి.యస్.ఈ. విభాగపు సహాయ ఆచార్యుడు గంటెల ప్రభాకర్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. "ఎన్హాన్స్డ్ మెథడాలజీస్ ఫర్ డేటా సెక్యూరిటి ఇన్ క్లౌడ్ ఎన్విరాన్మెంట్ యూజింగ్ డీప్ లెర్నింగ్ మోడల్స్" అనే అంశం పై డా? బొబ్బా బసవేశ్వరరావు పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెక్యూరిటీ, డీప్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై పరిశోధన ద్వారా తన అనుభవం విద్యార్థులకు, సి.యస్.ఈ విభాగ అభివృద్ధికి దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. కాగా ప్రభాకర్ చింతకాని మండలం, అనంతసాగర్ గ్రామ వాసి కావడం వలన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో పాటు గ్రామ వాసులు ప్రభాకర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎం జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన కార్తీక ఏకాదశి ఉత్సవాలు.

**-భగవాన్ నామ సంకీర్తన ఏకాహాలు**



**టీ మీడియా, నవంబర్, 1 కామేపల్లి:** శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం ఏకాదశి ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి కామేపల్లి లోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగణంలోని గురు మందిరంలో ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు చేరుకొని శివునికి అభిషేకాలు జరిపారు ఈ సందర్భంగా శివునికి పంచామృత అభిషేకాలు విశేష పూజలు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరం గతయ ఎనిమిది దశాబ్దాలుగా నిర్వహిస్తున్న హరే రామ నామ భగవన్నామ సంకీర్తన భక్త మండ లి అధ్యక్షులు గోట్టుపర్తి శివాజీ చే ప్రారంభమయ్యాయి అదేవిధంగా ఆదివారం నాడు శివనామ సంకీర్తన ఏకాహు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చకులు సాయి రామకృష్ణ నరసింహ శర్మ దమలపాటి శివాజీ. కేశగాని నాగయ్య డాక్టర్ పూజల శివకృష్ణ నరసింహారావు పెరుగు సైదులు ఐలయ్య మనోజ్ కుమార్ నాగేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంబంజరలో నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

**టీ మీడియా,నవంబర్ 01, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండల లింగంబంజర పురాతన శివాలయంలో శనివారం జంట నాగేంద్రుల స్వామివారి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి విగ్రహాన్ని కారేపల్లి క్రాస్ రోడ్డు, లింగం బంజర గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. శనివారం ఉదయం నుండి శివాలయం ప్రాంగణంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమై విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు హాజరయ్యారు. ఆలయ పూజారి వీరభద్రాచారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోదిలి బిక్షమయ్య కుటుంబ సభ్యులు, విగ్రహదాత పొదిలి శశి కుమార్ దంపతులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## రక్తమోడుతున్న ప్రధాన రహదారులు

**తక్షణమే మరమ్మత్తులు చేయాలి - మాస్ లైన్**

**టీ మీడియా,నవంబర్ 01, సింగరేణి (కారేపల్లి) :** ప్రధాన రహదారులపై ప్రయాణం ప్రాణాలు తీస్తుందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ ఆవేదనవ్యక్తం చేశారు. శనివారం కారేపల్లిలో మాస్‌లైన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి వర్షాలకు దెబ్బతిని మోకాల్లోతు గుంతల పడి నిత్యం వాహనదారులు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. బాలింతలు, వృద్ధులు, పిల్లలు ద్విచక్ర వాహనదారులు అనేకసార్లు ప్రమాదాలకు గురై ప్రాణాప్రాయస్థితి నుంచి బయటపడ్డారన్నారు. ఇల్లందు, వైరా ఎమ్మెల్యే లు స్పందించి తక్షణమే తాత్కాలిక మరమ్మతుల్కెన చేయించాలని ఆమె డిమాండ్ చేశారు. మొంథా తుఫాను తో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలన్నారు. పేదలకు భూమికోసం భుక్తి కోసం విలువైన ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఒకటి నుంచి తొమ్మిదో తారీఖు వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, రైతు సంఘం నాయకులు గుగులోత్ తేజ నాయక్, ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయ వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ గేమ్ ఛాంపియన్‌కు ఎంపికైన ముదిగొండ యువతి

**-దాతల సహాయం కోసం ఎదురుచూపు**



**టీ.మీడియా.నవంబర్1. ముదిగొండ** :ముదిగొండ మండల పరిధిలోని గందసిరి గ్రామానికి చెందిన దివంగత బుయ్యా కృష్ణ, తిరపతమ్మ దంపతుల కుమార్తె అయిన ఉమ, క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. ఈ ప్రతిభతోనే ఆమె ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు గోవాలో జరగబోయే నేషనల్ యూత్ గేమ్ ఛాంపియన్షిప్కు 'బెస్ట్ ప్లేయర్'గా ఎంపికైంది.జాతీయ స్థాయిలో పోటీపడాలనే కలను నిజం చేసుకునే అవకాశం ఉమకు దక్కింది. అయితే, గోవాకు వెళ్లి ఈ పోటీల్లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక స్తోమత ఆ కుటుంబానికి లేదు. దీంతో, క్రీడాకారిణి ఉమ ఇప్పుడు దాతలు, దయగల మనుషుల సహాయం కోసం ఎదురుచూస్తోంది. జిల్లాకు పేరు తెస్తానంటున్న ఉమ "ఎవరైనా దాతలు నాకు సహాయం అందిస్తే, నేను తప్పకుండా నేషనల్ గేమ్స్‌లో పాల్గొంటాను. నేను అనుకున్నది సాధించి, మన ఖమ్మం జిల్లాకు, ముదిగొండ మండలానికి మంచి పేరు తీసుకొస్తాను" అని ఉమ ఎంతో ఆశతో, ఆత్మవిశ్వాసంతో చెబుతోంది. ఒక ప్రతిభావంతురాలైన క్రీడాకారిణి కేవలం ఆర్థిక సహాయం లేదనే కారణంతో జాతీయ వేదికపై రాణించే అవకాశాన్ని కోల్పోవడం బాధాకరం. ఉమ కలను సాకారం చేసేందుకు, దేశానికి గర్వకారణంగా నిలిచేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరుకుందాం.

**సాయం అందించేందుకు వివరాలు**

బుయ్యా ఉమకు ఆర్థిక సహాయం అందించాలనుకునే దాతలు ఈ కింది ఫోన్ పే , గూగుల్ పే నంబర్‌ను ఉపయోగించి నేరుగా సాయం చేయవచ్చు: 8374359171

## అబార్షన్ కోసం ఐదు లక్షల ఎర..?

జరిగిందన్నాడు.తనకు ఇద్దరూ పిల్లలు ఉన్నారని, నీ కులం వేరు, నా కులం వేరు నిన్ను నేను ఎలా పెళ్లి చేసుకోగలను..? అనడంతో మా ఇద్దరి మధ్య సంఘర్షణ మొదలై దూరంగా ఉంటున్నామని బాధితురాలు తెలిపింది. ఇదే విషయాన్ని పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడితే ప్రెగ్నెన్సీ తీయించుకుంటే రూ.5 లక్షలు ఇస్తామని చెప్పడంతో నేను ససేమిరా అన్నాను అని ఆమె వెల్లడించింది. దీంతో అప్పటి నుండి నాతో విష్ణు ఫోన్ మాట్లాడడం, చూడటం, హాస్పిటల్ చూపించడం కానీ మానివేసిన్న, అన్ని భరించి బిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం నా బిడ్డకు, నాకు న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగింది బాధితురాలు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తున్నట్లు సమాచారం.



## హలో దళితుడా చలో హైదరాబాద్

**- బయలుదేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు**

**టీ.మీడియా,నవంబర్1,ముదిగొండ :** సిజే సుప్రీం కోర్ట్ జడ్జి గవాయి పై దాడి జరిగిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రతి చర్యగా తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులోని నిరసన కార్యక్రమం పిలుపు నివ్వడం జరిగింది. ఈ పిలుపును స్వాగతిస్తూ ముదిగొండ మండలం ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కుక్కలు గోపి ఆధ్వర్యంలో మొదటిగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలతో మందకృష్ణ మాదిగ ఆశయాలను కొనసాగిస్తామంటూ నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు హైదరాబాదుకు బయలుదేరారు. కుక్కల గోపి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమానికి యువత బయలుదేరటం ఎంతో సంతోషాన్నిచ్చిందని భవిష్యత్తులో ఇలాంటి దాడులు దళిత జాతి పై జరగకుండా ఉండేందుకు ప్రతి చర్యగా ఈ నిరసన కార్యక్రమం తల పెట్టినందుకు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిరసనతో దళితులపై దాడులు జరగకుండా ఉంటాయని యావత్తు భారతదేశం హైదరాబాద్ వైపు చూసే విధంగా మందకృష్ణ మాదిగ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు నారపొంగు శ్రీను, నార పొంగు కిరణ్,నారా పొంగు నాగరాజు, కాల పొంగు శ్రీను, నాదెండ్ల అశోక్, కుక్కల రవి, బొడ్డు రవి,నారా పొంగు ఉపేందర్, లంజపల్లి గోపి, నార పొంగు చంటి, కుక్కల అనిల్ లంజపల్లి వెంకన్న, కాలెపొంగు దేవయ్య, చుంచు సైదారావు, రాయబారపు బాబు, లంజపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## బాణాపురం తండాకు గర్వకారణం

**- 40 ఏళ్ల సేవా భారతికి ముగింపు.**

**టీ.మీడియా.నవంబర్1. ముదిగొండ** :ముదిగొండ మండలంలోని మారుమూల ప్రాంతమైన బాణాపురం తండా నుంచి ప్రభుత్వ సేవల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన తేజవత్ నాగేశ్వరరావు తమ 40 సంవత్సరాల 8 నెలల సుదీర్ఘ అంకితభావ సేవకు నేటితో విజయవంతంగా ముగింపు పలికారు. కేవలం ఒక ఉద్యోగిగానే కాకుండా, తమ గ్రామం నుంచే ప్రభుత్వ కొలువును సాధించిన మొట్టమొదటి వ్యక్తిగా ఆయన బాణాపురం తండా చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.

**ప్రారంభం నుండి ఉన్నత స్థాయి వరకు.**

1985లో వాజేడులో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నాగేశ్వరరావు, ప్రతీ అడుగులోనూ నిబద్ధతను ప్రదర్శిస్తూ క్రమంగా పదోన్నతులు పొందారు. చివరకు, భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏవో (అసిస్టెంట్ ఇంజనీర్) వంటి కీలక హోదాలో సేవలందించారు. ఆయన సేవా కాలమంతా నిజాయితీ, క్రమశిక్షణ అనే రెండు ప్రధాన లక్షణాలకు ప్రతీకగా నిలిచింది. తోటి సిబ్బందికి మార్గదర్శిగా, ఉన్నతాధికారులకు నమ్మకస్తుడిగా ఆయన తమ విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు.

**సహచరుల అభినందనలు**

పదవీ విరమణ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన వీడ్కోలు సభ కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహచరులు మరియు సిబ్బంది మాట్లాడుతూ, "నాగేశ్వరరావు మాకు ఒక ఉద్యోగిగా కంటే, ఒక ఆదర్శ గురువుగా నిలిచారు. క్లిష్ట సమయాల్లో కూడా ఆయన ప్రశాంతత, అంకితభావం మా అందరికీ ప్రేరణ" అని కొనియాడారు. వారి ప్రశంసలు ఆయన వ్యక్తిత్వాన్ని, వృత్తిపరమైన నిబద్ధతను కళ్లకు కట్టాయి.

**తండా యువతకు స్ఫూర్తి మూలం.**

బాణాపురం తండా నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు, బంధువులు, పెద్దలు, నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చి ఉన్నత ప్రభుత్వ స్థానాన్ని చేరుకోవడం ద్వారా, "ప్రభుత్వ రంగంలో స్థిరపడడం అనేది కేవలం కల కాదు, కృషి ఉంటే సాధ్యమే" అని తండా యువతకు దిశానిర్దేశం చేసిన ఘనత నాగేశ్వరరావు దేనని అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.తన నాలుగు దశాబ్దాల సేవతో బాణాపురం తండా పేరు ప్రఖ్యాతులు పొందేలా చేసిన తేజవత్ నాగేశ్వరరావు, పదవీ విరమణ తర్వాత కూడా సమాజానికి, యువతకు తమ అనుభవంతో మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తూ, వారంతా ఆయనకు ఉజ్వలమైన భవిష్యత్తును కాంక్షించారు.